క్లుప్తంగా

డీటీగా నీలం శ్రీనివాస్



జమ్మికుంట: జమ్మికుంట డిప్యూటీ తహసీల్దార్‌గా నీలం శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డీటీ సమ్మయ్య హుజూరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

రిటర్నింగ్ అధికారి పర్యటన



సమీక్ష నిర్వహిస్తున్న ప్రఫుల్ పటేల్

చొప్పదండి: చొప్పదండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ పటేల్ బుధవారం చొప్పదండిలో పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై కోడ్‌పై సమీక్ష నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, ఎంపీడీవో స్వరూప, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ



సబ్‌స్టేషన్‌లో సీఎండీ తదితరులు

గంగాధర: మండలంలోని ఒద్యారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు సందర్శించారు. సబ్‌స్టేషన్ పనితీరు గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెంట ఎస్ఈ గంగాధర్, డీఈఈ తిరుపతి, కన్‌స్ట్రక్షన్ డీఈఈ రాజం, ఏడీఈ అంజయ్య, ఏఈ సవాయినాయక్ ఉన్నారు.

13న ప్రజా ఆశీర్వాద సభ



స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

గన్నేరువరం: మండల కేంద్రంలో 13న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నామని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం గన్నేరువరంలో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సభకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతుబంధు సమితి(ఆర్‌బీఎస్) మండల కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ అలువాల కోటీ, సర్పంచు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

గంగాధర: అనారోగ్యం, పేదరికంతో ఆత్మహత్య చేసుకున్న మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బుల్లి రమేశ్ కుటుంబాన్ని బుధవారం పద్మశాలీ సంఘం నాయకులు పరామర్శించి ఆర్థికసాయం అందించారు. సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కంకణాల రాజగోపాల్‌రెడ్డి రూ.ఐదువేల చొప్పున ఆర్థికసాయం చేయగా పద్మశాలీ సంఘం నాయకులు రూ.పదివేలు అందజేశారు. ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మెతుకు సత్యం, వాసాల రమేశ్, దీకొండ లక్ష్మీనారాయణ, చింతా ప్రభాకర్, చిందం రాజమౌళి తదితరులు ఉన్నారు.

నేడు మౌఖిక పరీక్ష

కరీంనగర్‌సిటీ: కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ 1, కామర్స్ 2, ఇంగ్లిష్ 1, తెలుగు 1, జువాలజీ 2 మొత్తం 7 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్‌తోపాటు బోధనానుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. కళాశాలలో గురువారం ఉదయం మౌఖిక పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని, ఆసక్తి గలవారు రావాలని సూచించారు.

వెళ్లలేరు.. దహన సంస్కారాలు చెయ్యలేరు

- వరదలకు కొట్టుకుపోయిన రోడ్యాం
- దారిలేక నిరుపయోగంగా వైకుంఠధామం
- బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నా.. పట్టించుకునేవారు కరువు



దారి లేకపోవడంతో నిరుపయోగంగా వైకుంఠధామం

గంగాధర: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఎవరైనా మరణిస్తే సొంతభూమి ఉన్నవారు వారి జాగలోనే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ఇక భూమి లేనివారు గట్టుభూత్కూర్ చెరువుకట్టపై దహన సంస్కారాలు చేసుకోవాల్సిందే. గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు ఇబ్బందులు కలగకుండా నిర్మించిన వైకుంఠధామం ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. హిమ్మత్‌నగర్‌గ్రామ శివారులో మూడేళ్ల క్రితం పది గుంటల ప్రభుత్వ స్థలంలో వైకుంఠధామం నిర్మాణానికి ప్రభుత్వం రూ.11.50 లక్షలు మంజూరు చేసింది. ఆ నిధులతో గ్రామం నుంచి కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిలోని కొండన్నపల్లి బస్టాండుకు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనున్న ప్రభుత్వ స్థలంలో వైకుంఠధామం నిర్మించారు. అందులో దహన సంస్కారాలకు స్లాబుతో కూడిన రెండు గద్దెలు నిర్మించడంతో పాటు నీటి సౌకర్యం కోసం బోరుబావి ఏర్పాటు చేశారు. మృతుల బంధువులు స్నానం చేయడానికి గదులు నిర్మించారు.

రెండుసార్లు తెగిపోయిన రోడ్యాం..

ప్రధాన రహదారి నుంచి వైకుంఠధామానికి మధ్యలో వరదనీరు వెళ్లే వాగు ఉండటంతో పైపులు వేసి రోడ్యాం నిర్మించారు. భారీ వరదలకు రోడ్యాం తెగి పైపులు కొట్టుకుపోయాయి. రెండుసార్లు మరమ్మతు చేసినా ప్రతి వర్షాకాలంలో వరద ఉధృతికి రోడ్డు తెగిపోవడం, పైపులు కొట్టుకు పోతుండటంతో ప్రస్తుతం మరమ్మతులు చేయకుండానే వదిలేశారు. శాశ్వత పరిష్కారానికి బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. దీంతో లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామం నిరుపయోగంగా మారింది.

ఇబ్బంది పడుతున్నారు



ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు ఇబ్బందులు తప్పడం లేదు. సొంతభూమి లేని వారు గట్టుభూత్కూర్ చెరువుకట్టకు వెళ్లాల్సి వస్తోంది. అంతిమ సంస్కారాల కోసం లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామానికి దారి సమస్య పరిష్కరించాలి.

– అజయ్, హిమ్మత్‌నగర్

బ్రిడ్జి నిర్మించాలి



గ్రామంలోని వైకుంఠధామానికి వెళ్లడానికి నిర్మించిన రోడ్యాం వరదలకు తరుచూ తెగిపోతోంది. శాశ్వత పరిష్కారానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. సమస్యపై ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలి. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం.

– చంద్రయ్య, సర్పంచ్

ముందస్తు బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరాదేవి మాట్లాడుతూ... రాష్ట్ర పండుగ బతుకమ్మ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ, రకరకాల పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు శ్రావ్యంగా పాటలు పాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తుందన్నారు. పూలనే దైవంగా భావించి పూజించటం పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహిళా ఉపన్యాసకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఎస్.ఉదయశ్రీ, కల్చరల్ కో ఆర్డినేటర్ మధు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.దినకర్, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, ఉపన్యాసకులు గొడిశాల పరమేష్, సమ్మయ్య, శ్యామలాదేవి, హరిప్రసాద్, రాజ కుమార్, రమేష్, డా. స్వప్న, స్వరూప, బోధనేతర సిబ్బంది రాజ్‌కుమార్, రమేష్, శ్రీలత, స్పందన పాల్గొన్నారు.

బట్టీ విధానానికి స్వస్తి పలకాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్

జమ్మికుంట: పుస్తకాలతో పాటు సమాజాన్ని అధ్యయనం చేస్తే మంచి స్టడీ ప్రాజెక్టులు రూపొందించగలరని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. బుధవారం కళాశాలలో జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. బట్టీ విధానానికి స్వస్తి పలికి అనుభవాల ద్వారా నేర్చుకుని, పరిశోధన వైపు అడుగులు వేస్తే జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపగలరని, సమస్యను ఎంపిక చేసుకొని, లక్ష్యాలను నిర్ధారించుకొని సేకరించి, క్రోడీకరించి, విశ్లేషణ చేసి సత్య నిరూపణ చేయాలని వివరించారు. స్టడీ ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కు ఎంపికైతే ప్రథమ బహుమతి రూ.25, ద్వితీయ బహుమతి రూ.18, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తారని, మంచి ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో జిజ్ఞాస సమన్వయకర్త మహేందర్‌రావు, జువాలజీ లెక్చరర్ స్వరూపరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలత, స్టాఫ్ సెక్రెటరీ రామ్మోహన్‌రావు, అధ్యాపకులు రేణ ఈశ్వరయ్య, డాక్టర్ సువర్ణ, డాక్టర్ రవి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, రవిప్రకాశ్, సుష్మ, మమత, ప్రశాంత్, సాయి, అరుణ్‌రాజ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



వీణవంక: ఘన్ముక్కులలో మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి

వీణవంక: హుజూరాబాద్ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘన్ముక్కుల, మల్లన్నపల్లి, బ్రహ్మణపల్లి, కిష్టంపేట గ్రామాల్లోస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. హుజూరాబాద్‌లో పార్టీని గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు వచ్చి లేనిపోనివి చెబుతారని వాటిని నమ్మొద్దన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో మృతిచెందినవారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాడ సాదవరెడ్డి, మునిపట్ల తిరుపతిరెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, కలకొండ మధుకర్‌రెడ్డి, మండల సంపత్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, డైరెక్టర్ కట్కూరి మధుసుదన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, జున్నూతుల మల్లారెడ్డి, సర్పంచ్‌లు బండారు ముత్తయ్య, ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని పాడి కౌశిక్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లె, సిర్సపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలుపునకు ఐక్యంగా పనిచేయాలన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ వీణవంక మండల కార్యవర్గం

వీణవంక: మండల కేంద్రంలో బీఎస్పీ వీణవంక మండల కార్యవర్గాన్ని జిల్లా ఇన్‌చార్జి మేకల రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్భాపూర్ గ్రామానికి చెందిన కొంగల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా ముగల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సాధుల పవన్, కార్యదర్శిగా మంతెన సంపత్‌ను ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, జిల్లా కార్యదర్శులు మొగిలయ్య, వాసాల రామస్వామి, నియోజకవర్గ అధ్యక్షుడు బండారి సదానందం పాల్గొన్నారు.

బీఎస్పీ ఇల్లందకుంట అధ్యక్షుడిగా శివకుమార్



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

ఇల్లందకుంట: బహుజన సమాజ్ పార్టీ ఇల్లందకుంట మండల కమిటీని బుధవారం మేకల రవీందర్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంద శివకుమార్, ఉపాధ్యక్షుడిగా రేనుకుంట్ల రంజిత్‌ను నియమించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శులు మొగిలయ్య, వాసాల రామస్వామి, శ్రీనివాస్, జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, నియోజకవర్గ అధ్యక్షుడు బండారు సదానందం పాల్గొన్నారు.

నియామకం



సందీప్‌రెడ్డిని సన్మానిస్తున్న అంజయ్య

చిగురుమామిడి: బీఆర్ఎస్ యువజన విభాగం చిగురుమామిడి మండల కన్వీనర్‌గా తాడికొండ సందీప్‌రెడ్డిని నియమిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కామిరెడ్డి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం చిగురుమామిడిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య నియామక పత్రం అందజేశారు. అనంతరం సందీప్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీతారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భేతి రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి కాంగ్రెస్ అడ్డా..



కాంగ్రెస్‌లో చేరిన యువకులతో మేడిపల్లి సత్యం

గంగాధర: రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి చొప్పదండి గడ్డ కాంగ్రెస్ అడ్డా అని నిరూపిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం అన్నారు. బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రొండ్ల అనిల్‌రెడ్డి, కోశాధికారి వేములవాడ సంజీవ్‌తో పాటు దాదాపు 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరగా మధురానగర్‌లోని పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీపై నమ్మకంతో యువకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని, రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురమల్ల మనోహర్, పడాల రాజన్న, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి,వీరేశం, యగ్నేష్, కరుణాకర్,శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్, మల్లేశం, నాగేందర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ర్యాలీ, మానవహారం



సైదాపూర్ బస్టాండ్ ఏరియాలో మానవహారం నిర్వహిస్తున్న అఖిల పక్షం నాయకులు

సైదాపూర్: హుజూరాబాద్‌ను పీవీ జిల్లాగా ఏర్పాటు చేయాలని సైదాపూర్ మండల అఖిల పక్షం నాయకులు బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ, అనంతరం కొత్త బస్టాండ్ ప్రాంతంలో మానవహారం నిర్వహించారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఒక జిల్లాలో నాలుగు జిల్లాలు ఏర్పాటు చేశారని, అలాగే దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పుట్టిన గడ్డ హుజూరాబాద్‌ను పీవీ పేరుతో జిల్లాగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వర్దినేని రవీందర్‌రావు, వేముల రత్నం, సీహెచ్ జనార్దన్, రాజేశ్వర్, సదానందం, మాజీ ఎంపీపీలు పొడిశెట్టి వెంకట్రాజం, కామని వీరేశం, గుండారపు శ్రీనివాస్, నమిండ్ల రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కలకోటి కిషన్‌రావు, ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు రాములు, గణేశ్, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సంతోష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, ఎర్రం పాపిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎర్రల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో వెంకయ్యగుట్టవద్ద అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ భూముల్లో ఏడాది క్రితం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మించారు. ఇటీవల పలు కులసంఘాల ఆధ్వర్యంలో స్థలం చదునుచేసి కట్టడాలు నిర్మిస్తున్న రెవెన్యు అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

గుర్తులు, వాల్ రైటింగ్స్ తొలగింపు



జమ్మికుంట: కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం మండలంలోని గ్రామాల్లో వివిధ పార్టీల గుర్తులు, వాల్ రైటింగ్స్, ప్రచార ఆనవాళ్ల తొలిగింపు కార్యక్రమం చేపట్టామని బుధవారం ఎంపీడీవో కల్పన తెలిపారు. ఈసందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం మండల పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ అధికారులు, సిబ్బంది పార్టీల గుర్తులు, వాల్ రైటింగ్స్ కనిపించకుండా చేస్తున్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడులు

రూ.41,997 మద్యం పట్టివేత

వీణవంక: మండలంలోని కొత్తపల్లి, బేతిగల్, గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపులపై బుధవారం వీణవంక పోలీసులు దాడులు చేశారు. కొత్తపల్లిలో ఓ వ్యక్తి ఇంట్లో రూ.34,550, బేతిగల్‌లోని ఓ వ్యక్తి వద్ద రూ.7,447 విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు. అలాగే నేరచరిత్ర కలిగిన 30 మందిని తహసీల్దార్ తిరుమలరావు ఎదుట బైండోవర్ చేశామని వివరించారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హరిబాబు

జమ్మికుంట: జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రైల్వే పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ హరిబాబు 100 మంది పెన్షనర్లకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు మాణిక్యాల రావు, విద్యాసాగర్, మల్లేశం, ఖాదర్‌ఖాన్, వెంకటస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.